సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
శుక్రవారం | పేజీలు : 9 | 28 జూన్ 2024

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన ఉద్యమకారుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాసన్‌పల్లి దేవదాస్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 27):తెలంగాణ రాష్ట్ర సాధకుడు,60 ఏళ్ల కలను సాకారం చేసి రాష్ట్రాన్ని సాధించి, రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమ నాయకులు నాసన్ పల్లి దేవదాస్( దాసన్న) గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా తన సంపూర్ణ మద్దతు ను తెలిపారు. కష్ట కాలంలో పలువురు సీనియర్లు పార్టీని వదలి వెళ్లడం విచారకరమన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి,అదికారం పోగానే పార్టీని వీడడం వారి స్వార్థ రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఎవరు పార్టీని వీడిన కెసిఆర్ అంతకు రెట్టింపు నాయకులను తయారు చెయగలరని అన్నారు. మిగతా 3లో

# యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

● మారకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత ● డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి ● జిల్లా కలెక్టర్ శశాంక సిపి తరుణ్ జోషి



సమావేశంలో మాట్లాడుతూన్న కలెక్టర్ శశంక

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 27): డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మారక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వాల భవిష్యత్ కోసం బాటాలు వేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశంక, రాచకొండ సిపి తరుణ్ జోషిలు పిలుపునిచ్చిరు. గురువారం తుక్కుగుడా మున్సిపాలిటీ కేంద్రంలో అంతర్జాతీయ మారకద్రవ్యాలదుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత మత్తులో చిత్తవుతున్నారని, మాదకద్రవ్యాల రవాణా, వినియోగాన్ని నిర్మూలించేం దుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, డ్రగ్స్‌ను విక్రయించినా, రవాణా చేసినా, వినియోగించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రధానంగా విద్యార్థులు మాదకద్రవ్యాల వినోయోగంపై ఆకర్షితులయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వాటి నుంచి దూరంగా ఉండాలని సూచించారు. మత్తుకు అలవాటు పడ్డవారు మంచి భవిష్యత్తును కోల్పోతారని అన్నారు. మాదకద్రవ్యాల బారిన పడి ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే సమాజంలో తలెత్తుకోలేని పరిస్థితి ఎదురవుతుందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో డ్రగ్స్ మాఫియా కోట్లు సంపాదిస్తుందని చెప్పారు. డ్రగ్స్ మత్తులో బాలికలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజు నుంచే డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాలని ఆదేశాలిచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డిసిపి సునితారెడ్డి,ఏసిపి లక్ష్మికాంత్ రెడ్డి, ఆర్డివో సూరజ్‌కుమర్, తహాశీల్ధార్ విజయ లక్ష్మి,మున్సిపల్ కమీషనర్ వెంకట్‌రాం, మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు, పహడిషరిఫ్ సిఐ గురువారెడ్డి పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కార్పొరేటర్

● కండువా కప్పి పార్టీలోకి కార్పొరేటర్ శాలిని శ్రీకాంత్ గౌడ్‌ని ఆహ్వానించిన ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్


కాంగ్రెస్‌లో చేరుతున్న కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 27): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ మిగతా 3లో



## ఐదేళ్ల కాలంలో అందరూ పని చేశారు

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 27) :
శంషాబాద్ మండల ఎంపీపీ జయమ్మశ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలక వర్గం చివరి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తన్వీరాజు, ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, వైస్‌ఎంపీపీ నీలం మోహన్ నాయక్, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతు...

ప్రజలు మనకు ఇచ్చిన ఐదేళ్ల కాలంలో శంషాబాద్‌లో అందరు చాలా బాగా వారవారి పరిధిల్లో పనిచేశారన్నారు. అందకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు. అంతిమంగా మనమందరము ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. శంషాబాద్ వ్యాప్తంగా ఇంకా మిగిలివున్న పనులు విడతల వారీగా అన్ని పూర్తి చేసుకుంటామని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, డీసీసీ సభ్యులు బూర్కుంట సతీస్, పీఏసీఎస్ చైర్మన్ దవనాకర్ గౌడ్, ఎంపీడీఓ,ఎమ్మార్వో తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన వాతావరణంలో

# విద్యాబోధన చేయాలి

**: జిల్లా కలెక్టర్ ప్రదీప్ జైన్**

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 27): ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యా బోధనా చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము జిల్లా లో మున్సిపాల్టి పరిదిలో ఉండే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివారెడ్డి పెట్, యు పి ఎస్ ఉర్దూ మీడియం స్కూల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యెన్నె పల్లి, అంగన్వాడి కేంద్రం -1, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వికారాబాద్, ఎంపిపిఎస్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పరిసరాలు బాగుండి, సరిఅయిన విద్యా బోధనా ఉంటేనే పిల్లలు బాగా చదువుకోగలుగుతారని అన్నారు. అంగన్వాడి కేంద్రము ప్రాథమిక పాఠశాలల నుండి పిల్లలకు ఇంగ్లీష్ లో రాయడం, చదవడం నేర్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రము పిల్లలతో ఇంగ్లీష్ పోయమ్స్, ఎబిసిడిలు చదివించారు. పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. అన్ని స్కూల్స్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేపట్టిన పనులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద చేపట్టిన


ఆదర్శ పాఠశాలలను పరిశీలిస్తున్న దృశ్యం.

పనులకు ఇప్పటి వరకు వచ్చిన బడ్జెట్‌లో చేసిన పనులను పరిశీలించారు. మిగతా 3లో

# యాచారంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం

- తెలుగుదేశం పార్టీలు బీసీలకు ,ఎస్సీలకు సముచిత స్థానం
- అధినేతను కలవనున్న... బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు
- మండల గులాబీ బాసులపై ..పలు అంశాలపై ఆరోపణలు
- యాచారం లో బిఆర్ఎస్ పార్టీ .. త్వరలో కనుమరుగయే పరిస్థితి
- ఇప్పటికే కాంగ్రెస్ , బిజెపి వైపుకు .. ఆగండి
- తెలుగుదేశం పిలుస్తుంది... సొంతగూటికి పోదాం



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 27): ఆంధ్రప్రదేశ్ 2024 ఎన్నికల్లో చారిత్రాత్మకమైన విజయం సొంతం చేసుకున్న తెలుగుదేశం పార్టీ. కూటమిలో 135 అసెంబ్లీ స్థానాలు, 16 లోకసభ స్థానాలు విజయం సాధించింది తెలిసిందే. కానీ తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం వైపు బిఆర్ఎస్ నేతలు మ్రొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది.

తెలంగాణ రాష్ట్రంలో 2023 లో అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలు బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. అందులో కొంతమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ బిజెపికి అంతర్గతంగా మద్దతు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. కానీ లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చిత్తుగా ఓడిపోవడం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఆ పార్టీ నేతలు ఎమ్మెల్యేలు వలసలకు అడ్డు లేకుండా పోతుంది. కెసిఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి నుండి ఇప్పటివరకు ప్రాంతీయ పార్టీగా సెంటిమెంట్ తోనే రాష్ట్రము ఏర్పడి, అధికారం చేపట్టుంది. కానీ రాష్ట్రంలో ఆ పార్టీకి మన్ను గ డా లేకుండా పోతుందని నాయకులు కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు.

రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల తర్వాత ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కౌన్సిలర్లు, రంగారెడ్డి జిల్లా సహకార సంఘం చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య తో పాటు సంజీవరెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. యాచారం మండలంలో నంది వనపర్తి లో మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డికి చేదోడు వాదోడుగా ఉండే బిల్ల కంటి శేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. యాచారం మండలం బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను ఈ వారంలో కలవలనట్లు తెలిసింది. కొంతమంది యాచారం మండల గులాబి బాసులపైన పలు అంశాల పైన ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో డబ్బులు వసూలు చేయడం, కొంతమంది కార్యకర్తలు బహిర్గతంగా అడగగా, తిరిగి డబ్బులు ఇచ్చారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరులతో తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీలో ఉండలేమని, ఆ నాయకత్వాన్ని భరించలేకపోతున్నామని తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయించుకుంటున్నారు. శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి పోటీలు లేక మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం కార్యకర్తలు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో చేరారు. ఎమ్మెల్యేని భారీ మెజార్టీతో గెలిపించారు. కాంగ్రెస్ పార్టీలో తెలుగుదేశం పార్టీ నుండి చేరిన కార్యకర్తలకు నాయకులకు సముచిత స్థానం కల్పించడం లేదని తెలిసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పూర్వవైభం తీసుకురావాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కార్యకర్తలు నాయకులు గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అయ్యప్ప పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# వివక్ష చూపడం తగదు

## నార్సింగి మున్సిపాలిటీ మాజీ చైర్మెన్ రేఖాయాదగిరి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 27) : నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ తనపై వివక్ష చూపుతున్నారని మున్సిపాలిటీ మాజీ చైర్మెన్ రేఖాయాదగిరి ఆరోపించారు. వార్డులో పర్యటించే క్రమంలో తనకు సమాచారం ఇవ్వకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో చైర్మెన్‌గా ఉన్న సమయంలో సమాచారం ఇచ్చి వార్డుల పర్యటనలు, అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయ్యానని గుర్తు చేశారు. ప్రస్తుత చైర్మెన్ ఇందుకు విరుద్ధంగా వ్యవహరించడం బాధకరమన్నారు. చైర్మెన్‌గా తాను ఉన్న సమయంలోనే తమ వార్డులో డంపింగ్ యార్డు ఇతర సమస్యలను పరిష్కరించుకున్నట్లు తెలిపారు. అన్ని వార్డుల్లో సమాన అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. కొత్త చైర్మెన్ రాగానే రూల్స్ మారిపోతాయా అంటూ మున్సిపల్ అధికారులను ఆమె నిలదీశారు. మాజీ చైర్మెన్ అని చూడకుండా తమకు సమాచారం ఇవ్వకుండా తన వార్డులో ఎలా పర్యటిస్తారని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులు ఎవరైనా పదవులు శాశ్వతం కాదని కొత్త చైర్మెన్ గుర్తు పెట్టుకోవాలని సూచించారు.

## సేంద్రియ ఎరువు కేంద్రాన్ని పరిశీలించిన నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 27) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో డంపింగ్‌యార్డు, తడి చెత్త పొడి చెత్తతో తయారు చేసే సేంద్రియ ఎరువు కేంద్రాన్ని మున్సిపల్ చైర్మెన్ నాగపూర్ణ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్, డీ.నర్సింహ్మారాజులు పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా తడి పొడి చెత్తతో తయారు చేసే సేంద్రియ ఎరువుల ప్రక్రియను, ఎరువులను పరిశీలించారు. ఈ మేరకు సూపర్‌వైజర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం, డంపింగ్ యార్డు సూపర్‌వైజర్లు చందు, వినోద్, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ ప్రకటించి.. ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్



యాచారం మేజర్ న్యూస్ (జూన్ 27): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించి వివిధ శాఖలో ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ...మండల పరిధిలో మంథన్ గౌరెల్లిలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) అధ్వర్యంలో యువజన సర్వే నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు, జాబ్ క్యాలండర్ ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ నియమకాలను చేపట్టాలని కోరారు. ఉద్యోగాలు ఇచ్చేంతవరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చేవరకు ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. గురుకుల విద్యాసంస్థల్లో వివిధ కేటగిరీల్లో కొత్తగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్రంలో యువత సమస్యలపై సర్వే నిర్వహిస్తున్నామని సమస్యల పరిష్కారానికై డివైఎఫ్ఐ అధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి జగన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్, వినోద్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యను అభ్యసించేందుకు పేద పిల్లలను ప్రోత్సహించాలి

- పేద మైనారిటీ పిల్లలలో 27 శాతం డ్రాప్ అవుట్స్
- నాలుగు శాతం పాఠశాల విద్యకు దూరం
- హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ స్కూల్ ప్రారంభం
- మురికివాడల్లో 400 మంది వలస పిల్లలు
- హెచ్ హెచ్ ఎఫ్ సర్వేలో వెల్లడి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 27):పేద మైనారిటీ పిల్లలలో 27 శాతం డ్రాప్ అవుట్స్ ఉన్నారని హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ (హెచ్ హెచ్ ఎఫ్) ప్రతినిధి ముజ్తబా హసన్ అస్కారీ తెలిపారు. నాలుగు శాతం పాఠశాల విద్యకు దూరంగా ఉన్నారన్నారు. జల్‌పల్లి మునిసిపల్ పరిధిలోని ఎర్రకుంటలో వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఫ్రీ ప్రైమరీ కమ్ బ్రిడ్జ్ స్కూల్‌ను సీడ్ యూఎస్ఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సయ్యద్ మజారుద్దీన్ హుస్సేనీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముజ్తబా హసన్ అస్కారీ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించేందుకు పిల్లలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో మురికివాడల్లో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఈ సర్వేలో పేద మైనారిటీ పిల్లలలో 27 శాతం డ్రాప్ అవుట్స్ ఉన్నట్లు తేలిందన్నారు. నాలుగు శాతం మంది పాఠశాల విద్యకు దూరంగా ఉన్నారన్నారు. పట్టణ మురికివాడల్లోని 756 ప్రభుత్వ పాఠశాలలను మ్యాప్ చేశామన్నారు. 15 పైగా ప్రధాన మురికివాడల్లోని బలహీన వర్గాల పిల్లల విద్యా స్థితిపై సర్వే చేశామన్నారు. హకీంపేట, ఎండీ లైన్లు, రాజేంద్రనగర్, కిషన్‌బాగ్, ఖ్యామ్‌నగర్, హసానగర్, కాలాపతేర్, ఎర్రకుంట, షాహీన్ నగర్, పహాడీ షరీఫ్, జల్‌పల్లి తదితర ప్రాంతాల్లో సర్వే చేశామన్నారు. మూడు నెలల వ్యవధిలో 2500 కుటుంబాలను ఇంటర్వ్యూ చేశామని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో 50 శాతం మంది బడి మానేశారన్నారు. డ్రాపౌట్ పిల్లల తల్లిదండ్రులలో దాదాపు 65 శాతం మంది మహారాష్ట్ర, కర్ణాటక, బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారన్నారు. పట్టణ మురికి వాడల్లో పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో 75 శాతం మంది బడి మానేస్తున్నారన్నారు. కొన్ని ప్రాంతాలలో పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, కొన్ని ప్రాంతాలలో తక్కువ ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులో ఉన్న చోట కూడా...1050 మంది విద్యార్థులలో 30 శాతం మంది మాత్రమే నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇతరులు వివిధ కారణాలతో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదన్నారు. ఈ పిల్లలకు అడ్మిషన్ కోసం అవసరమైన జనన ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు పొందడంలో సహాయపడ్డామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు పంపేందుకు ప్రధానంగా రవాణా సదుపాయం చూస్తున్నట్లు 55 శాతం మంది తల్లిదండ్రులు తెలిపారు. ఒకట్రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు చేరుకోవడం కష్టమని, రవాణా కోసం రోజుకు రూ. 50 నుంచి రూ.100 ఖర్చు చేసే పరిస్థితి లేదని తెలిపారన్నారు. 35 శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపడానికి బోధనా సిబ్బంది, మరుగుదొడ్లు,ఇతర సౌకర్యాలను ఎత్తి చూపారన్నారు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ స్కూల్లో ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్‌లు, కూలీలు, ఒంటరి మహిళల పిల్లలు, వలస కార్మికుల పిల్లల కోసం నర్సరీ నుంచి ఐదో తరగతి వరకు బోధన ఉంటుందన్నారు. ఈ స్కూల్లో ఇప్పటివరకు 400 మంది విద్యార్థులు చేరారన్నారు. పిల్లల కోసం ఉచిత రవాణా సౌకర్యం కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ స్కూల్లో 14 తరగతి గదులు ఉన్నాయన్నారు. రెండు తరగతి గదులు బ్రిడ్జ్ స్కూల్ విద్యార్థుల కోసం కేటాయించామన్నారు. పన్నెండు మంది ఉపాధ్యాయులు, ఒక ప్రధానోపాధ్యాయురాలు, ఇద్దరు కౌన్సెలర్లు, నలుగురు హౌస్ కీపింగ్ సిబ్బంది, నలుగురు రవాణా సిబ్బందిని నియమించామని తెలిపారు. నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఏడాదికి కోటి వరకు ఆదా అవుతుందని అంచనా అన్నారు. విద్య, ఆరోగ్యం ఈ రెండూ ఎంతో కీలకమన్నారు. మురికివాడల్లో ఉచిత విద్య అనేది సామాజిక, ఆర్థిక అసమానతలను రూపుమాపడం ఖాయమన్నారు.

# ప్రజాసమస్యలు తెలిసినా ప్రజానాయకుడు రమేషుడు

**● అపత్కాలంలో ఆదుకునే మానవతావాది ● అనేక ఇళ్లలో ధైర్యం నింపి ఆ పేదల ఇండ్లకు వెలుగుగా ఒక్కడయ్యాడు ● బెలిదె రమేష్ గుప్తా అంటేనే కీసర ప్రజల్లో అపద్బాంధవుడు**



ఎస్సి కాలనీలో హైమాస్ట్ లైట్ ఏర్పాటు



చురుకుగా కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ వ్యవహారాలు



కాలనీలో మురికి కాలువ సమస్యల పరిష్కారం

కీసర,మేజర్ న్యూస్ (27 జూన్):నమ్మకంకు నిదర్శనం, పేద ప్రజలకు ఓ ధైర్యం, కష్టం వచ్చిందంటే నిమిషంలో ఆ కుటుంబాలకు భరోసా నిచ్చే నాయకత్వం ఆయన స్వంతం. ఎవరు ఎక్కడ పిలిచిన, పలకరించిన ఆత్మీయంగా మాట్లాడే తత్వం ఆయన స్వంతం. 30ఏండ్ల రాజకీయాల్లో తనకంటూ ఓ మచ్చ లేకుండా గరీబ్ లీడర్ గా కీసర ప్రజల్లో ఓ గుర్తింపు పొందిన వ్యక్తే మన బెలిదె రమేష్ గుప్తా. కీసర గ్రామ పంచాయతీ ప్రజలకు ఆయన ఇస్తున్న ధైర్యంకు సంబంధించి సూర్య ప్రత్యేక కథనం...

**అనేక ఇండ్లలో వెలుగులు నింపిన నాయకుడు**

ఆపదొచ్చిందంటే మనకెందుకులే అనుకుంటున్న ఈ రోజుల్లో ఆ పేద కుటుంబాలకు నేనున్నా అనే ధైర్యం కల్పిస్తున్నారు బెలిదె రమేష్ గుప్తా. కీసర గ్రామపంచాయతి పరిధిలోని అనేక కాలనీలో రమేష్ గుప్తా స్వచ్ఛందంగా మంచినీటి సమస్య పరిష్కారం కోసం బోర్లు వేయించడం, మురికికాలువల మరమ్మతులు చేపించడం, వీధి దీపాల సమస్యల పరిష్కారం, సిసి రోడ్ల ఏర్పాట్లు వంటివి చేపించారు. పంచాయతి కార్మికు లకు బట్టలు పెట్టడం, నిత్యవసరాలు అందించడం. ప్రధానంగా పేద ఆడ బిడ్డల వివాహాలకు పుస్తెమెట్టలు వంటివి అందించ దం, గ్రామంలో ఎవ్వరు మృతిచెందిన ఆ కుటుంబంకు ఆర్థిక సహాయం చేసి అంత్యక్రి యల్లో పాల్గొని ఆ కుటుంబాలకు మనోధైర్యం కల్పించడం ఆయన మానవత్వంను నిదర్శనం.



బెలిదె రమేష్ గుప్తా

**30యేండ్లుగా ప్రజలతోనే....**

రేషన్ డీలర్గా కీసర ప్రజలతో ఏర్పడిన బంధం రమేష్ గుప్తాను రాజకీయాల వైపు నడిపించింది. 1965లో జన్మించిన ఆయన 1995లో 30యేండ్ల వయస్సులో ప్రత్యేక రాజకీయాల్లోకి అడుగులు వేసి 2003లో ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి ఓటమి చెందారు. 2007లో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులుగా పోటీచేసి ఉపసర్పంచ్ గా పదవి పొందారు. తెలంగాణ రాష్ట సాధన అనంతరం మొదటి ఎంపీటీసీగా బాధ్యతలు నిర్వహించారు. కీసరగుట్ట దేవస్థానం ట్రస్టు బోర్డ్ సభ్యులుగా రెండు పర్యాయాలు సభ్యులుగా కొనసాగారు. తనకున్న సేవా గుణంను గుర్తించి కీసర ఆర్యవైశ్య నిత్యాన్నదానం సత్రం అధ్యక్షుడుగా ప్రస్తుతం కొనసాగుతున్నారు.



పేద ఆడబిడ్డల వివాహాలకు సహాయం



మరణించిన పేద కుటుంబానికి ఆర్థిక సహాయం.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కార్పొరేటర్

*మొదటిపేజీ తరువాయి...* కాంగ్రెస్‌లో చేరారు. ఇన్నాళ్ళు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగిన కార్పొరేటర్ బుధవారం కాంగ్రెస్ మేడ్చల్ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవిల సమక్షంలో హస్తం గూటికి చేరారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం 'రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రె స్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల మహేష్ గౌడ్. వంగేటి ప్రభాకర్ రెడ్డి, దగ్గ దయాకర్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు ఉన్నారు. ప్రస్తుత కార్పొరేటర్ చేరికతో పీర్జాదిగూడలో కాంగ్రెస్ బలం 14కు చేదగా. బీఆర్ఎస్ కార్పొరేటర్ల సంఖ్య 12కు తగ్గింది. అయినప్పటికీ నగర మేయర్ ప్రతిపాదించిన అవిశ్వాసం నెగ్గాలంటే కాంగ్రెస్కు మరో నాలుగురు కార్పొరేటర్లు కావాల్సి ఉంటుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈనెల మొదటి వారంలోనే అవిశ్వాసంపై బలనిరూపణ సమావేశం ఏర్పాటు చేసినా జిల్లా కలెక్టర్ వాయిదా వేసిన విషయం తెలిసిందే. అవిశ్వాసంపై సమావేశం మళ్ళీ నిర్వహించేది ఎన్నడోనన్నది కలెక్టర్ నిర్ణయంపై ఆధారపడి ఉంది. సమస్యను త్వరితంగా తేల్చాలని, పీర్జాదిగూడ కార్పొరేషన్లలో నెలల తరబడి నుంచి నెలకొన్న రాజకీయ అనిశ్చితికి తెరదించాలని ప్రజలు కోరుతున్నారు. పాలకులు క్షేత్రస్థాయిని వీడి నెలల తరబడి దూరంగా ఉండడంతో సమస్యలు తిష్ఠ వేస్తున్నాయంటూ పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

*మొదటిపేజీ తరువాయి...* కాంగ్రెస్ పార్టీ లేనిపోని హామీలు గుప్పించి అదికారం లోకి వచ్చిందని,మూడు నెలల్లోనే ప్రజా విశ్వాసం కోల్పోయింద ని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు నిరాశానిస్పృహలకు లోను కాకుండా,ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. బీఆర్ఎస్ తిరిగి అదికారం లోకి వస్తుందని,కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అన్నారు.బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు నేటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక పాలనను ఎండగడుతూ, ప్రజలలో ఉంటూ పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ ఎస్ కు అండగా నిలబడదామ న్నారు. పార్టీని నిలబెడదామ న్నారు.తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి ని చేసే వరకు అందరం కంకణబద్దులం అవుదామన్నారు.

## ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన చేయాలి



*మొదటిపేజీ తరువాయి...* బడ్జెట్ ఎంత వచ్చింది, ఏమేమి పనులు చేశారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనలో భాగంగా పాఠశాలలో చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్ మేజర్ రిపేర్లు, బాలికల కోసం టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తయినవి, ఇంకా ఎన్ని చేపట్టవలసి ఉన్నవి, ఇప్పటి వరకు ఎన్ని పనులు పూర్తి చేశారు , ఇంకా చేయాల్సిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్లాసు రూమ్స్, టాయిలెట్స్, రన్నింగ్ వాటర్, కిచెన్ షెడ్, త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ, పాన్స్ , లైట్స్ అన్నింటిని పరిశీలించారు. మిషన్ బగిరత వాటర్ సప్లయ్ పైపు లైన్లను పరిశీలించారు. ప్రతి ఒక స్కూల్ బిల్డింగ్‌లపై బాగంలో నీరు నిలువ కుండ చర్యలు తీసుకోవాలని, ఉన్న పేమెంటులోనే ఇంకా చేయాల్సిన పనులను పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, మండల విద్యాదికారి బాబు సింగ్, పాఠశాలల ప్రదనోపాధ్యాయులు అనంత రెడ్డి, యునూష్ , శ్రీశైలం, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## బీర్ల ఐలయ్యకు క్యాబినెట్‌లో మంత్రి పదవీ ఇవ్వాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 27): ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రి పదవీ ఇవ్వాలని కురుమ సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్.నాగప్ప, మాజీ ఎంపీపీ నర్సిములు, దస్తప్ప, కురువ దస్తప్ప, బీ.మల్లప్ప, రాంచందర్, ఆర్.భాస్కర్, నర్సిములు, సి.బాల్‌రాజ్, వెంకటయ్య, మధు తదితరులు కోరారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కార్యదర్శి ఆర్.నాగప్ప మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బీర్ల ఐలయ్య భారీ మెజారిటీతో గెలుపొందారని, కురుమ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు క్యాబినెట్‌లో మంత్రి పదవీ ఇవ్వాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య త్యాగాలను గుర్తించి కురుమలకు మంత్రివర్గ విస్తరణలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. అదే విధంగా కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

## రైతుకు చెక్కులను అందజేసిన డిఈ సత్యనారాయణ రెడ్డి



చెక్కును అందజేస్తున్న దృశ్యం.

వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 27)ః రైతు కిష్టయ్యకు శుక్రవారం 40 వేల రూపాయల చెక్కును డీఈ సత్యనారాయణ రెడ్డి అందజేశారు.విద్యుత్ తీగ తెగిపడి పూదూర్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన కిష్టం లక్ష్మయ్య అనే వ్యవసాయ దారుని పశువు విద్యుత్ షాక్ తో గత ఏడాది ఆగస్టు నెలలో మృతి చెందింది.అది తెలుసుకొని అదే గ్రామానికి చెందిన ప్రసాద్ గౌడ్ అనే యువ న్యాయవాది ఎలక్రిషన్ డిపార్ట్మెంట్ డిఈ తో మాట్లాడి 40000 రూపాయల చెక్కు ను వికారాబాద్ లోని విద్యుత్ కార్యాలయంలో రైతు కిష్టయ్యకు అందజేశారు.

## బైకు ఢీకొని వ్యక్తి మృతి



పరిగి రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 27)ః వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోనిబీజాపూర్ జాతీయ రహదారి గడ్సింగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొడంగల్ మండలం సంగయపల్లి గ్రామానికి చెందిన మల్లప్ప, కొడుకు అశోక్ గాడిసింగా పూర్ గ్రామ పరిధిలో హైదరాబాద్ గోషామాల్‌కు చెందిన పురుషోత్తం రావుకు సంబంధించిన మామిడి తోటలో వ్యవసాయం చేస్తూ జీవితం గడిపేవారు. అశోక్ తండ్రి మల్లప్ప బీడీలు లేవని చెప్పిగా డిసింగా పూర్ గ్రామానికి వెళ్లి బీడీలు తీసుకోని తిరిగి వెళ్తుండగా పరిగి నుండి కొడంగల్ వైపు వెళ్తున్న యూనికాన్ టి ఆర్ టి జి 09 డి టి ఆర్ 7786 గల దానిపై డ్రైవర్ అతివేగంగా ఆ జాగ్రత్తగా నడుపుతూ బైక్ తో గుద్దగా ముందుగా వెళ్తున్న ఆటో కి తగిలి తలకు బలంగా తగిలి తీవ్ర గాయాలయ్యాయి అక్కడికి అక్కడె మృతి చెందినట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్ ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# విధ్వంసం ఆపకుంటే ఆందోళనలు తీవ్రం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 27) : చౌడమ్మగుట్టపై జరుగుతున్న బ్లాస్టింగుల విధ్వంసం ఆపకుంటే ఆందోళనలు తీవ్రం చేస్తామని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, బీజే పీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యలు అన్నారు. షాద్‌నగర్ పట్టణం సమీపంలోని చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంతం ఎంతో పవిత్రమైందన్నారు. ఇక్కడ పవిత్రమైన వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉండేదని, వ్యాపార ప్రయోజనాలకోసం కొండలు, గుట్టలను తొలచి ప్లాట్లను చేయడం దురదృష్టకరమన్నారు. అనుమతులు ఇచ్చిన అధికారులపై సైతం తగిన చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల మధ్య బ్లాస్టింగ్‌లు చేయడం సిగ్గుచేటన్నారు. విధ్వంసం ఆపకుంటే ఆందోళనలు తీవ్రం చేయాల్సి వస్తుందని మెచ్చరించారు.

### చౌడమ్మగుట్ట ధ్వంసాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేతలు



ఏసీపీకి ఫిర్యాదు..

షాద్‌నగర్ పట్టణంలోని సిరిసంపద టౌన్‌షిప్‌లో జరుగుతున్న బ్లాస్టింగ్‌ల గురించి షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, బీజే పీ రాష్ట్ర నాయకులు అందె బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనావాసాల మధ్య అక్రమ బ్లాస్టింగ్‌లు సాగుతున్నాయన్నారు. అధ్యాత్మిక చిహ్నాల రూపురేఖలను మార్చేలా ఎవరు వ్యవహరించినా సహించేదిలేదని, ఈ విషయమై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలంటూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయమై స్పందించిన ఏసీపీ అనుమతులు లేకుంటే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన ఎంపిడిఓ కుసుమ మాధురి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 27): ఆమనగల్లు మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంతో పాటు ఆమనగల్లు పట్టణ సమీపంలోని కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధురి సందర్శించారు. ఈసందర్భంగా కోనాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 45మంది విద్యార్థులకు గాను 34మంది ఉండగా వారికి సిద్ధం చేసిన మధ్యాహ్నభోజనాన్ని ఎంపిడిఓ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా అమ్మ ఆదర్శపాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం ఎంపిడిఓ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అంగన్‌వాడీని ఆయా మాత్రమే నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా తమ అంగన్‌వాడీ కేంద్రానికి టీచర్‌ను కేటాయించేలా చూడాలని సదరు ఆయా ఎంపిడిఓ దృష్టికి తెచ్చారు.



అక్కడినుండి ఎంపిడిఓ కుసుమమాధురి ఆమనగల్లు మండల కేంద్రం సమీపంలోని కస్తూర్భాగాంధీ బాలకల విద్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కెజిబివిలో 200మంది విద్యార్థినీలు ఉన్నట్లు గుర్తించారు. అదే విధంగా విద్యార్థినీలకు అవసరమైన భౌతికశాస్త్ర, రసాయనశాస్త్ర, జీవశాస్త్ర ల్యాబొరెటరీలు లేనట్లు ఆమె దృష్టికి వచ్చింది. అనంతరం విద్యార్థినీలతో మాట్లాడి స్థానికంగా ఏవైనా సమస్యలున్నాయా అని ఎంపిడిఓ అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మండల పరిషత్ సిబ్బంది ఉన్నారు.

## పాఠశాల లైబ్రరీకి పుస్తకాల బహూకరణ




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 27) : ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జనుకుంట్ల భాస్కర్ ఆధ్వర్యంలో తలకొండపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రెరికి స్వాతంత్ర సమరయోధులు, జాతీయ నాయకుల 80 పుస్తకాలను పాఠశాల లైబ్రరీకి సొంత ఖర్చులతో అందించారు. ఈ పుస్తకాలు చదవడం వలన విద్యార్థులలో సామాజిక స్ఫృహను, దేశభక్తిని పెంపొందించవచ్చని అందుకే మహనీయుల పుస్తకాలను అందించండం జరిగిందని భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ కోశాధికారి మ్యాథరి బలరాం, వర్కింగ్ ప్రెసిడెంట్ సిబి వెంకటేష్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి వినోద్, జిల్లా సలహాదారులు నాగిళ్ల రమేష్, ఎంగి రాజు, మల్లేష్ , నూకం శివ, ఈసారి శ్రీకాంత్, దేవేందర్, మనోహర్, శీను, భరత్, మల్లేష్, రామకృష్ణ, శ్రీశైలం, రామలింగం, ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

## మాగ్రామాలకు మున్సిపాలిటీ వద్దు పంచాయతీనే ముద్దు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 27) : శంషాబాద్ మండల పరిధిలోని బహదూగూడ, చిన్నగోల్కొండ, అమీదుల్లానగర్, రషీద్‌గూడ గ్రామాలను శంషాబాద్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని ఇటీవల ప్రభుత్వం ఒక నివేదిక ఇవ్వాలని సంబందిత అధికారులను ఆదేశించిన నేపథ్యంలో... గ్రామాల్లో ప్రజలు నాయకులు మాగ్రామాలను మున్సిపాలిలో విలీనం చేస్తే అభివృద్ధి కుంటుపడుతుంది మాకు గ్రామ పంచాయతీలుగా కొనసాగించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిసి వినతి పత్రం సమర్పించారు. మున్సిపాలిటీ వద్దు గ్రామపంచాయతీ ముద్దు అన్న నినాదంతో ఉధ్య మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పిస్తామని ఈ సందర్భంగా ఆయాగ్రామాల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దౌనాకర్ గౌడ్, జగన్మోహన్‌రెడ్డి, మోహనరావ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఆర్థిక సాయం



మణికొండ, మేజర్ న్యూస్(జూన్ 27)ః మణికొండ మున్సిపల్‌లోని గవర్నమెంట్ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతిలో ఉన్నతంగా మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థుల ఉన్నత చదువుల కోరకై వీఆర్4యు చారిటబుల్ ట్రస్టు ద్వారా సహ యం అందజేశారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎం. మిర్యామి, ఎన్. శీరిష, పూజా రాదోడ్ విద్యార్థులకు ఫీజులను ట్రస్టు సభ్యులు నరోత్తం సింగ్, రమ్యా గణపతి రాజు, నిర్మల్ చంద్ గొలెచా ఆర్థిక సహాయంతో నార్సింగిలోని జాగృతి కాలేజిలో ఫీజులు చెల్లించారు. మేనేజింగ్ ట్రస్టి అందెలక్ష్మణ్‌రావు మాట్లాడుతూ ట్రస్టు సభ్యులు ది సిటిజన్స్ కౌన్సిల్ కార్యదర్శి బి. ఉపేంద్రనాద్‌రెడ్డి ఉదారతతో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న వీ. మహేశ్వరికి, పి. చక్రిక కి ఫీజు కట్టగా, పూజిసింగ్ విద్యార్థికి డాక్టర్ బోగ శ్రీనివాస్ ఫీజు కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం రూళిపాళ, ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు, ప్రధానకార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్, కోశాధికారి దిలీప్ కక్కడ్, కార్యదర్శి బి. ఉపేంద్రనాద్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, ట్రస్టు సభ్యులు నిర్మల్ చంద్ గొలెచా, తబ్రెజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సర్వసౌభాగ్య దేవీత్రయ గీతా జ్ఞాన యగ్నం

★కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 27): నాదర్గుల్ లోనీ కటికరెడ్డి శ్రీరాంరెడ్డి స్వగృహం లో శ్రీ సర్వసౌభాగ్య దేవీత్రయ గీతా జ్ఞాన యగ్నం నికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి విచ్చేసినారు, అనంతరం చల్ల నరసింహారెడ్డి మాట్లాడుతూ.... శ్రీ సర్వసౌభాగ్య దేవీ త్రయ గీతా జ్ఞాన యగ్నం నికి విచ్చేసిన నాదర్గుల్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కటికరెడ్డి శ్రీరామ్ రెడ్డి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో రోడ్ల పటిష్టతకు చొరవ

మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధికి చొరవతో పని చేయడం జరుగుతుందని మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్ కాలనీలో సుమారు రూ.51 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో రోడ్ల పటిష్టతకు చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. ప్రతి సమస్యను శాశ్వత ప్రతిపాదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్రవంతి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనతను అరికట్టడానికి ఐరన్ టాబ్లెట్స్



ఐరన్ టాబ్లెట్స్ పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 27)రక్తహీనతను అరికట్టడానికి ఐరన్ టాబ్లెట్స్ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని మండల వైద్యులు మాధురి, వాజ్జుద్దీన్ కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా వైద్య అధికారి పల్వన్ కుమార్ ఆదేశానుసారం గురువారం పోలిక్ ఐరన్ యాసిడ్ డే గా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాల, కళాశాలలో సిబ్బందితో కలిసి ఐరన్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆడ పిల్లల్లో 75 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని వారికి పీరియడ్స్ సమయంలో అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ఇకనుండి ప్రతి గురువారం ర?వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు సందర్శించి ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ యొక్క ఉపయోగాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్వరూప రాణి, యాదమ్మ, విజయలక్ష్మి, సుజాత, జంగమ్మ, ఆశకార్యకర్తలు స్వరూప, లావణ్య, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు

● మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చండాజీ



సమావేశంలో ఎమాట్లాడుతున్న మాజీ మేయర్ సుభాష్ చండాజీ

వికారాబాద్ , మేజర్ న్యూస్ (జూన్ 27): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చండాజీ గురువారం భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా కార్యాలయ లో నిర్వహించిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 25జూన్ 1975 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు ఎమర్జెన్సీ విధించిన కాంగ్రెస్ పార్టీ బీజేపీ కార్యకర్తలను జైల్లో వేసి చిత్రహింసలు పెట్టారని చెప్పారు. నరేంద్ర మోడీ నాయకత్వం లో ఆర్టికల్ 370 ని రద్దుచేసి ఈ రోజు భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలపడని కి మోడీ గారు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి మాట్లాడు తూ ....మోడీ దేశ అభివృద్ధికి దేశ పురోగతికి కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, రాజేందర్ రెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ,జిల్లా ట్రెజరర్ పి.సతీష్ ,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శిరీష,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాంత కుమార్ ,జిల్లా కార్యదర్శి భద్రేశ్వర్ ,కార్యాలయ కార్యదర్శి యాదగిరి , పట్టణ అధ్యక్షులు నరోత్తం రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పనుల్లో నిర్లక్ష్యం చెయ్యొద్దు

మండల ప్రత్యేక అధికారి అశోక్



ఎన్నారం పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ అశోక్ తదితరులు

కోటపల్లి మేజర్ న్యూస్ (జూన్ 27): అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా పనులు పక్కాగా చెప్పట్టాలని మండల ప్రత్యేక అధికారి అశోక్ ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో భాగంగా ఎంపికైన కోటపల్లి మండల కేంద్రంతో పాటు బుగ్గాపురం ఎన్నారం గ్రామాల్లోని పాఠశాలలను ఆయన స్థానిక ఎంఈఓ ఎంపీడీవోలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనుల్లో భాగంగా చైర్మన్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి పరస్పర సహకారంతో అభివృద్ధి పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులకు ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు నిధులు కేటాయించిందని అన్నారు. పాఠశాలలో తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్వహణ సరిగ్గా ఉండాలని తెలిపారు. ఒక్కో తరగతి గదిలో నాలుగు ట్యూబ్ లైట్లు,నాలుగు ఫ్యాన్లు ఉండేలా చూడాలన్నారు. పనుల్లో ఎలాంటి జాతకం జరగకుండా చేపట్టిన పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రప్ప,ఎంపీడీవో డానియల్, కోటపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ పల్లవి రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పీర్ల మస్జీద్‌ల పునర్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

‘కడా’ ప్రత్యేకాధికారికి మైనారిటీ నాయకుల వినతి



కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 27): కొడంగల్ పట్టణంలో పీర్ల మస్జీద్‌లు మొత్తం 11 ఉండగా అందులో 4 శిథిలావస్థకు చేరుకొని కూలిపోవడంతో పునర్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని మైనారిటీ నాయకులు కోరారు. గురువారం కొడంగల్‌లో కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డిని కలిసి వారు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహర్రం ఉత్సవాల సందర్భంగా పీర్ల మస్జీద్‌ల పునర్ నిర్మాణానికి రూ.20లక్షలు మంజూర్ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అదే విధంగా కొడంగల్ పట్టణంలోని తాకియా, ఆర్యానగర్, బాలాజీనగర్, జులైవాడ, షాబజార్, జామే మస్జీద్ పక్కన, పోలీస్‌స్టేషన్ సమీపంలో గల పీర్ల మస్జీద్‌ల మరమ్మతుల కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎస్‌ఎం.గౌసన్, ఆసిఫ్‌ఖాన్, సయ్యద్ ఇసాక్‌పాష, ఎండీ.అబ్దుల్, ఎండీ.జావీద్, షేక్ రుమాన్, ఎండీ.రిజ్వాన్, షేక్ ఆదిల్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...

● ఎమ్మెల్యే సహకారంతో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

● యువజన కాంగ్రెస్ నాయకులు యాదగిరి గౌడ్



పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 27): ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తానని మండల యువజన కాంగ్రెస్ నాయకులు యాదగిరి గౌడ్ అన్నారు. మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామంలో ఇండ్ల మధ్యలో ఉన్న ట్రాన్స్ఫార్మర్‌తో చిన్న పిల్లలు పశువులు వర్షాకాలంలో భయాందోళనకు గురయ్యే వారని తెలిపారు స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో ఇండ్ల మధ్యలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను తొలగించి ఖాళీ స్థలంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ సేవ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు వర్షాకాలం వస్తే ఈదురుగాలులతో మంటలు చిలరేగి చుట్టుపక్కల ఎండ్లపైన పడేవని ప్రజలంతా భయాందోళనలతో బ్రతికే వారిని అన్నారు ఇళ్ల మధ్యలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను గ్రామస్తుల సహకారంతో ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లింగప్ప సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, పరిగి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నవీన్ నాయకులు ఆంజత్ ఖాన్ వెంకటయ్య నర్సింలు మల్లేశం రమేష్ గౌస్ నర్సింలు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణను

జయప్రదం చేయాలి : ప్రజా సంఘాలు



అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 27): ఈ నెల 30న దోమ మండలం బ్రహ్మణ పల్లి గ్రామంలో చేపట్టే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వివిధ ప్రజాల సంఘాల నాయకులు కోరారు. గురువారం కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మాదారం వెంకటయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, న్యాయవాది గోపాల్, అంబేడ్కర్ సంఘం నాయకులు జగన్ తదితరులు విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని అంబేడ్కర్ వాదులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, బుద్ధి జీవులు, మేధావులు, యువజన సంఘాల ప్రతినిధులు విగ్రహ ఆవిష్కరణలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయుని సన్మానిస్తున్న దృశ్యం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 27):

విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని ఎంపీపీ సత్యహరిచంద్ర, జెడ్పిటిసి రాందాస్ నాయక్ అన్నారు. చౌడపూర్ మండల పరిధిలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించిన రాములు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విధుల పట్ల నిబద్ధతో పనిచేశారని, సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించి విద్యార్థులకు చక్కటి బోధన అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు యాదవ్, ఎంఈఓ హబీబ్ అహ్మద్, దోమ ఎంఈఓ హరి చందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## ‘ఆర్ఎస్‌యు’ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



ఆర్ఎస్‌యు వికారాబాద్ జిల్లా కమిటీని ఎన్నుకుంటున్న రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 27): రెవెల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యు) రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు ఆధ్వర్యంలో గురువారం కొడంగల్‌లో వికారాబాద్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చంద్రకిరణ్, ఉపాధ్యక్షుడిగా బుట్ట అశోక్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చంద్రకిరణ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని, విద్యార్థులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించడంలో తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేశ్‌గౌడ్, శివ, కృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

# అంతారంలో మైనింగ్ తవ్వకాలు ఆపాలి

▶▶ మైనింగ్ తవ్వకాలు వద్దని తీర్మాణించినఅంతారం గ్రామస్తులు ▶▶ ప్రజలకు, జంతువులకు పర్యావరణానానికి నష్టం కలిగించే మైనింగ్ నిలిపివేయాలి ▶▶ రాష్ట్ర పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యానారాయణరెడ్డి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 27) ః చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో గురువారం చేవెళ్ల ఆర్డీవో సాయిరాం అధ్యక్షత మైనింగ్ తవ్వకాలు కోసం గ్రామసభ నిర్వహించారు. చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో గురువారం ఎస్ఆర్ మినరల్స్ సంస్థ మైనింగ్ తవ్వకాల కోసం అనుమతులు కావాలని కోరడంతో పర్యావరణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేవెళ్ల ఆర్డీవో సాయిరాం అధ్యక్షత పొల్యూష్యన్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీవాత్సవ్, పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు సభ్యులు సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ క్రిష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, పలు ఎన్‌జీవోలు, గ్రామస్థులు, రైతుల సమక్షంలో జరిగింది. పర్యావరణానికి, ప్రజలకు, జీవకోటికి హాని కలిగించే మైనింగ్ తవ్వకాలకు అనుమతులు వద్దుని గ్రామసభ ద్వారా గ్రామస్థులు ఏకగ్రీవ తీర్మాణాన్ని పరిగణంలోకి తీసుకుని మైనింగ్ అనుమతులు వద్దని గ్రామసభ ద్వారా అంతారం గ్రామస్థులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. గత 15 ఏళ్లు మైనింగ్ తవ్వకాలు జరిపి తమ గ్రామానికి తీరని అన్యాయం చేశారంటూ గ్రామస్థులు అధికారుల ముందు తమ బాధను వెలిబుచ్చారు. గ్రామస్థులు ఇబ్బందులను పరిగణంలోకి తీసుకుని మైనింగ్ అనుమతులు ఇవ్వవద్దని రాష్ట్ర పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు. చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామ సమీపంలో ఉన్న పంచలింగాల గుట్టపై గత కొంతకాలంగా జరుగుతున్న ఎస్ఆర్ మిరల్స్ మైనింగ్ తవ్వకాలతో ఎంతో నష్టం జరిగిందని ఇక మీదట ఇక్కడ మైనింగ్ అనుమతులు వద్దని గ్రామస్థులు కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో కూడా వారు ఇదే అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పటమే కాకుండా గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మాణం చేసుకున్నట్లు తెలిపారని చెప్పారు. ప్రజాభిప్రాయ సేకరణ పొల్యూష్యన్ బోర్డు దృష్టికి తీసుకెళ్లి అక్కడ ప్రజలకు జరుగుతున్న నష్టంపై కోర్టుకు కూడా వెళ్లనున్నట్లు తెలిపారు. ఎస్ఆర్ మిరల్స్ యాజమాన్యం ఇక్కడ ప్రజలు, రైతులపై దౌర్జన్యం కూడా చేసినట్లు ప్రజలు చెబుతున్నారని వాపోయారు. గతంలో ఎలా ఈ





మైనింగ్‌కు అనుమతులు ఇచ్చారో తెలియదు. ప్రజలు అప్పుడు కూడా వద్దని చూపిన ప్రజాభిప్రాయం పరిగణలోకి తీసుకోలేదని ప్రజలు వాపోతున్నారన్నారు. ఈప్రజాభిప్రాయ సేకరణలో అంతారం గ్రామ నాయకులు, ప్రజలు వెంకటేష్‌బాబు, అంజయ్యగౌడ్, సుధాకర్, నరేందర్, వీరస్వామి, మాణిక్యం, తరుణ్, పాషా, దేవేందర్, సంజీవ్‌కుమార్, రవికిశోర్ తదితరులు ఉన్నారు.

## ఆమనగల్లు నూతన ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 27): ఆమనగల్లు మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా పి. శ్రీనివాసులు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్.ఐగా పనిచేసిన బలరాంనాయక్ హైద్రాబాద్ కూకట్‌పల్లి హౌజింగ్‌బోర్డుకాలనీ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో కెపిహెచ్‌బి పిఎస్ నుండి శ్రీనివాసులు ఆమనగల్లుకు బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా నూతన ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపుకు పోలీసుశాఖ చేపట్టే చర్యలకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

## బడంగ్పేట్ లోని లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 27): బడంగ్పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాఘవేందర్ నగర్ కాలనీలో ఉన్న లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ దాని ఆవశ్యకత గురించి చిన్నారులకు వివరిస్తూ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణం యొక్క ఆవశ్యకతను మరియు కాలుష్యం పైన అవగాహనను తెలియజేశారు. లార్డ్స్ పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రస్తుత సమాజంలో పచ్చదనం మరియు పర్యావరణం యొక్క ఆవశ్యకతను కాలుష్యం తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు చిన్నారులు పాల్గొన్నారు.

## రోడ్డును ఆక్రమించుకొని నిర్మించిన నిర్మాణాన్ని తొలగించాలి : చాడ మహిపాల్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సర్వే నెంబర్ 164 లోని రోడ్డుపై నిర్మాణాన్ని అక్రమంగా నిర్మించాడని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్‌ను సిహెచ్ మహిపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లంకాల భాస్కర్‌రెడ్డి అనే వ్యక్తి స్థానికంగా కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌గ్రామానికి చెందిన సాయిబాబానగర్ కాలనీ సర్వే నెంబర్ 164 లోని 30 ఫీట్ల రోడ్డును ఆక్రమించుకొని అందులో దౌర్జన్యంగా నిర్మించుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని కార్పోరేషన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. తాము ఫిర్యాదు చేయగానే తూ.. తూ.. మంత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారని వెల్లడించారు. ప్రజలకు రాకపోకలకు ఎంతో ముఖ్యమైన రోడ్డును కాపాడి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని కార్పోరేషన్ అధికారులు పట్టించుకోకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

## ఢిల్లీ జంతర్‌మంతర్‌లో నీట్ ఎగ్జాంపై నిర్వహించిన ఆందోళనలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 27) : ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద దేశ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నీట్ పరీక్ష పేపర్ లీకేజీ గురించి నోరు విప్పడం లేదని నిర్వహించిన ఆందోళనలో పాలొన్న రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు రవికాంత్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ విగ్నేష్, రాజేంద్రనగర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు నాగేందర్‌రెడ్డి, శంషాబాద్ మున్సిపల్‌యూత్ అధ్యక్షులు చందు యాదవ్, పూర్ణచంద్ర ముదిరాజ్, సయ్యద్ ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరిల్లి లక్ష్మీ నర్సింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





అబ్దుల్లాపూర్ మెట్టు, మేజర్ న్యూస్, (జూన్ 27) : అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధి, గౌరిల్లి గ్రామంలోని శ్రీ స్వర్ణగిరి లక్ష్మీ నర్సింహ స్వామిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఐల్లయ్యను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఐల్లయ్య మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటాదన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్, అబ్దుల్లాపూర్ మండలం కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మూల ప్రవీణ్ కుమార్ గౌడ్, గౌరిల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి సహకారం అందిస్తా

–కందవాడ ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ అందజేసిన కృష్ణాగౌడ్



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 27) ః విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని బీజేపీమండల ఉపాధ్యక్షులు, న్యాయవాది కృష్ణాగౌడ్ అన్నారు. మండల పరిధిలోని కందవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గురువారం ప్రింటర్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కందవాడ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తగినంత సహకారం ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. పాఠశాలకు ప్రింటర్ అందజేసిన కృష్ణగౌడ్‌ను ప్రధానోపాధ్యాయులు లోవ లక్ష్మి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బోగం నరేందర్, దర్శన్‌గౌడ్, విజయ్‌కుమార్, రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## బ్యాలెట్ బాక్సులను తొలగించాలి : మున్సిపల్ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 27) : గత నాలుగు సంవత్సరాలుగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో బ్యాలెట్ బాక్సులను భద్రపరచకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకను నార్సింగి మున్సిపల్ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి కోరారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ గోపాల విజయబాబులతో కలిసి కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాలిటీలో గత నాలుగు సంవత్సరాలుగా స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరుస్తున్నారన్నారు. గతంలో ఈ విషయంపై అధికారులను కలిసి వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ వారంలోగా బ్యాలెట్ బాక్సులను తీయిస్తామని తెలిపినట్లు వివరించారు.

# ఎన్టీఆర్‌కి భారతరత్న ప్రకటించాలి




మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 27): దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రఖ్యాత సినీ నటుడు ఎన్టీఆర్‌కి అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న ప్రకటించాలని టీటీడీపీ మెడ్చల్ జిల్లా అధ్యక్షుడు కందికంటి అశోక్ కుమార్ గౌడ్, పీర్జాదిగూడ అధ్యక్షుడు కూతాడి నర్సింహాలు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దివంగత ఎన్టీ రామారావు 101 జయంతి ఉత్సవాలు ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిర్వహించని కారణంగా పార్టీ అదిష్టానం ఆదేశాల మేరకు గురువారం పీర్జాదిగూడలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీ రంగంలో విభిన్న పాత్రలతో యావత్ తెలుగువారి అభిమాన నటుడిగా ఖ్యాతిగాంచిన ఎన్టీఆర్ రాజకీయాల్లోనూ ఎన్నో సంస్కరణలకు పునాదులు వేశారనిశ్లాఘించారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పాలన చేరువ చేసేందుకు మండల వ్యవస్థతీసుకురావడంతో పాటు స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన సంస్కరణ వాదియని అన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థను తొలగించి రెవెన్యూ శాఖలో మార్పులు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తియని కీర్తించారు. నిలువ నీడ లేని పేదలకు పక్కా ఇండ్ల నిర్మాణం చేపట్టి అందించారని, పరిపాలనలో పెను మార్పులు చేపట్టి ప్రజల మనిషిగా వెలుగొందారని,తన యావత్ జీవితం కళామతల్లికి, రాజకీయ రంగానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు.అధికార ఎన్టీఏ ప్రభుత్వం ఎన్టీఆర్ సేవలకు గుర్తింపుగా భారత రత్న పురస్కారం ఇవ్వాలని వారు కోరారు. జయంతి కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం లక్ష్మణ్, చాంద్పోష,శ్రీనివాస్, ఖాదర్, శ్రీనివాస్, సువర్ణ, ఆమని, వీరమణి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలపై విచారణ

- ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తాం
- తాసిల్దార్ తారసింగ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 27): తాండూరు మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీలో అక్రమ మట్టి (మొరం )తవ్వకాలు చేపట్టిన వ్యక్తిపై ఉన్నత అధికారులకు నివేదికలు అందిస్తామని తాండూర్ తాసిల్దార్ పేర్కొన్నారు శుక్రవారం ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న రైతు నారాయణ పొలం నుండి( సర్వేనెంబర్ 9 లో ఎకరం పొలంలో ) మొరం( మట్టి) తీసుకోవడానికి అనుమతి కావాలని కోరగా మైనింగ్ అధికారుల నుండి అనుమతులు తీసుకోవాలని సూచించాము కానీ రైతు మైనింగ్ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపట్టడం జరిగిందని ఇట్టి విషయంపై విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు వేదికను సంబంధిత ఆర్డిఓ జిల్లా కలెక్టర్ అందిస్తామని పేర్కొన్నారు. కానీ అక్రమంగా మట్టిని తరలిస్తున్న యంత్రాన్ని సీజ్ చేశారా లేదా అని అనుమానం గ్రామస్తులు వ్యక్తం చేశారు. విచారణలో ఆర్ఐ బాలరాజ్ పాల్గొన్నారు.

## 29న జిల్లా స్థాయి క్రీడా పోటీలు

- విద్యార్థినీ, విద్యార్థులు నేరుగా కూడా పాల్గొనవచ్చు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 27): రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి లో ప్రవేశానికి ఈ నెల 29న శనివారం హకీంపేట తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో బాల బాలికలకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలకు అర్హత గల అభ్యర్థులు నేరుగా కూడా పాల్గొనవచ్చు. ఇందులో, ఎత్తు, బరువు, ఫ్లైయింగ్ స్టార్ట్, బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్, ప్లెక్సిబిలిటి టెస్ట్, షటిల్ పరుగు, మెడిసిన్ బాల్ త్రో, 800 మీటర్ల పరుగు, మెడికల్ టెస్ట్ అంశాలలో పోటీలు నిర్వహిస్తారు. మేడ్చల్ జిల్లాకు చెందిన 8 నుంచి 9 ఏళ్ల వయస్సు గల విద్యార్థినీ విద్యార్థులు తగిన అర్హత పత్రాలు కుల, వయస్సు, విద్యార్హత, మూడవ తరగతి ప్రోగ్రెస్ ప్రతులు, ఇటీవల దిగిన ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు పత్రాలతో ఈ జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనవచ్చని మేడ్చల్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జి.వి. గోపాల్ రావు సూచించారు.

## కరణ్ కోట్ గ్రామపంచాయతీ 9 దుకాణాల వేలం

- గ్రామపంచాయతీకి 18 వేల రూపాయల లాభం
- ఎంపీఓ రతన్ సింగ్ వెల్లడి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 27): గ్రామపంచాయతీ ల కు గల ఆదాయాన్నిచ్చే ఆస్తులను మరియు నిరర్థంక గా వస్తువులపై హక్కులను వేలం వేయుట ద్వారా లీజు ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడుపాటు నిచ్చేందుకు ఈ ఆదాయాన్ని వినియోగించుకునేందుకు ఉపయోగపడుతుంది. అందులో భాగంగా శుక్రవారం తాండూరు మండల పరిధిలోని కరణ్ కోట్ గ్రామపంచాయతీ 9 దుకాణల సముదాయాన్నికి వేలంపాట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీఓ రతన్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా వేయి రూపాయలు గ్రామ పంచాయతీకి రుజువు చెల్లించి వేలంలో పాల్గొన్నారు అని పేర్కొన్నారు. అందులో వేలంలో పాల్గొని దుకాణాలను సొంతం చేసుకున్న వారు షాప్.నెం. 1నర్సిములు గౌడ్, మొత్తం:2010=00 షాప్.నెం.2 మాడపాటి గుణ శేఖర్‌చర్య మొత్తం: 2000=00

షాప్.నెం. 3పీర్ పాషాచర్య మొత్తం:2010=00
షాప్.నెం. 4షబ్బర్ మియాచర్య మొత్తం: 2000=00
షాప్.నెం. 5దశరథుడుచర్య మొత్తం: 2000
షాప్.నెం. 6దోమ శ్రీనివాస్ చర్య మొత్తం: 2010
షాప్.నెం. 7చాకలి మల్లేష్‌చర్య మొత్తం: 2000=00
షాప్.నెం. 8మంగలి వసంత్‌చర్య మొత్తం: 2000=00
షాప్.నెం. 9జె.సాయిలుచర్య మొత్తం: 2000=00పై వారు ఓపెన్ యాక్షన్‌లో పంచాయతీ కాంప్లెక్స్ సెట్ అలారం దక్కించుకోవడం జరిగిందని అందులో మొత్తం సింగల్ అప్లికేషన్ రావడం తో వారికి కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజకుమార్ పంచాయతి కార్యదర్శి ఆనంద్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 27):
తాండూరు మండల పట్టణ పరిధిలోని షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు నేడు తాండూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొంటున్నారని తాండూరు తాసిల్దార్ తారా సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రూప్-2 గ్రాండ్ టెస్ట్‌కు షెడ్యూల్డ్

వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 27): టీ.జీ.పీ.ఎస్.సి. గ్రూప్-2 రిక్రూట్ మెంట్ ఎగ్జామినేషన్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాష్ట్రంలో పనిచేస్తున్న మొత్తం 12 టీ.జీ. బీ.సీ. స్టడీ సర్కిళ్ల కేంద్రాల్లో టీ.జీ.పీ.ఎస్.సి. గ్రూప్-2 గ్రాండ్ టెస్ట్ లను ఈ క్రింది తేదీల్లో నిర్వహించనున్నట్లు హైదరాబాద్ లోని టీ.జీ. బీ.సీ. స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

మొదటి గ్రాండ్ టెస్ట్ : **08.07.2024 – 09.07.2024.**
08.07.24 : పేపర్ 1: 10.00 నుంచి 12.30
పేపర్ 2: 1.30 నుంచి 4.00
09.07.24 : పేపర్ 3 :10.00 నుంచి 12.30
పేపర్ 4: 1.30 నుంచి 4.00

రెండో గ్రాండ్ టెస్ట్ : **15.07.2024 – 16.07.2024**
15.07.24 : పేపర్ 1: 10.00 నుంచి 12.30
పేపర్ 2: 1.30 నుంచి 4.00
16.07.24 : పేపర్ 3 :10.00 నుంచి 12.30
పేపర్ 4: 1.30 నుంచి 4.00

మూడో గ్రాండ్ టెస్ట్ : **22.07.2024 – 23.07.2024.**
22.07.24 : పేపర్ 1: 10.00 నుంచి 12.30
పేపర్ 2: 1.30 నుంచి 4.00
23.07.24 : పేపర్ 3 :10.00 నుంచి 12.30
పేపర్ 4: 1.30 నుంచి 4.00

నాలుగో గ్రాండ్ టెస్ట్ : **30.07.2024 – 31.07.2024.**
30.07.24 : పేపర్ 1: 10.00 నుంచి 12.30
పేపర్ 2: 1.30 నుంచి 4.00
31.07.24 : పేపర్ 3 :10.00 నుంచి 12.30
పేపర్ 4: 1.30 నుంచి 4.00

పై గ్రాండ్ టెస్ట్‌కు హాజరు కావాలనుకునే ఆసక్తిగల అర్హులైన వికారాబాద్ జిల్లా కు చెందిన అభ్యర్థులు తమ దరఖాస్తులను "www.tgbcstudycircle.cgg.gov.in" వెబ్ సైట్ నుండి ఆన్ లైన్ ద్వారా అంటే 19.06.2024 నుండి 05.07.2024 లోగా సమర్పించాలి మరిన్ని వివరాలకు 040-24071178 నంబరును సంప్రదించాలన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

### పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



మురుగు కాలువలు శుభ్రం చేస్తున్న సఫాయి కార్మికులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 27): ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పంచాయతీ సిబ్బందితో మురికి కాలువలు శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వానకాలం సమీపించడంతో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మా సారు.. మాకే కావాలి

- ఎంఈఓకి వినతి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 27): తమ పిల్లలకు చక్కటి విద్యాబుద్ధులు నేర్పిన సార్ తమ పాఠశాలలోనే ఉండాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ఎంఈఓ అబీబ్ అహ్మద్ కు వినతిపత్రం అందించారు. వివరాల్లోకి వెళ్తే కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్, సందానిగడ్డ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా వ్యవహరిస్తున్న సంతోష్ ను బదిలీపై వెళ్లకుండా తమ పాఠశాలలోనే కొనసాగించాలంటు విద్యార్థుల తల్లిదండ్రులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎదిరే శ్రీనివాస్, దాసరి అంజి, పులింగ చిన్నవెంకటేష్, డప్పు రత్నం, పులింగ అంజి, కిన్నెర శ్రీనివాస్, రెడ్డిపల్లి శ్రీనివాస్, తానం రవి, చెరువుల భీమయ్య, మేకల అంజి, దండు మహేష్, మల్లేష్, తదితరులు ఉన్నారు.

# ఉమ్మాడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా

● రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ● నవాబుపేటలో కళ్యాణాలక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ● రెవెన్యూ అధికారులు ప్రోటోకాల్ పాటించక పోవడంతో మండిపడ్డా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



లబ్దిదారలకు చెక్కులు పంపిణీ చేస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

నవాబుపేట్,మేజర్న్యూస్ (జూన్ 27):ఉమ్మాడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి కృషిచేస్తానని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గ డ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్‌లో మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఆయన పంపిణీ చేశారు.మండలవ్యాప్తంగా సుమారు 80 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....వికారాబాద్ జిల్లాతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి కూడా మన జిల్లా వాసి కాబట్టి జిల్లాలో పరిశ్రమలను తీసుకురావడం కోసం కూడా కృషి చేస్తామన్నారు.నిరుద్యోగులకు అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు రావాలంటే కష్టం కాబట్టి ప్రైవేటు రంగాలలో అవకాశాలు కల్పించుట కోసం పరిశ్రమలను నెలకొల్పటకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న రోడ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ తో మాట్లాడి పూర్తి చేస్తామన్నారు. ఈసీ, మూసీ నదులపై బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధి కోసం అధిక నిధులను మంజూరు చేయిస్తానని ఆయన తెలిపారు.నవాబ్ పేట మండల కేంద్రంలోని రోడ్డు డివైడర్ తో కూడిన రోడ్డు వేస్తామన్నారు.రెవెన్యూ అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడంతో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య రెవెన్యూ అధికారులపై మండిపడ్డారు సభా నుంచి వెళ్లిపోవడానికి వెళ్లగా స్పీకర్ ప్రసాద్ కుమార్ పిలిచి నచ్చజెప్పడంతో తిరిగి ఎమ్మెల్యే యాదయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య,కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీమ్ భారత్, వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర, ఎమ్మార్వో జయరాం, డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత, వారి సిబ్బంది, ఎంపీడీవో అనురాధ, నాయకులు రామ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య,మండల కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు కొండల్ యాదవ్, జిల్లా బి బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నాగిరెడ్డి, సామా వెంకటరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రావుగారి వెంకటరెడ్డి, చిట్టెప్ మల్లారెడ్డి, శివ ప్రసాద్, గణపురం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ కోచింగ్‌కు ధరఖాస్తులు ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్, మేజర్న్యూస్ (జూన్ 27)ః సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) పరీక్ష 2025 కు కోచింగ్ తరగతులు జులై 18 నుంచి 18-04-2025 వరకు టి.జీ.బీ.సి.ఈ.ఎస్.డి.టీ.సీ. (టీ.జీ.బీ.సీ. స్టడీ సర్కిల్), లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ 500059 లో ప్రారంభమవుతాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనుండగా, అందులో 100 మందికి గాను 07.07.2024 న నిర్వహించే ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారని మరో 50 మంది అభ్యర్థులను ఇంతకు ముందు యుపిఎస్‌సి వారు నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారిని తీసుకొనబడునని తెలిపారు. వారు సంబంధిత పత్రాలతో తేదీ 2024-07-03 లోగా నేరుగా టి.జీ.బీ.సీ.ఈ.ఎస్.డి.టి.సి. (టీ.జీ. బీ.సీ. స్టడీ సర్కిల్), లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ - 500059 దరఖాస్తును సమర్పించాలన్నారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్ మరియు భోజన మరియు రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ.5000, రూ.5000లను బుక్ ఫండ్ నిమిత్తము ఒక్కసారి ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రంథాలయ సదుపాయం కూడా కల్పించినట్లు తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థుల నుంచి 100 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయడం కొరకు 2024-06-19 నుంచి 2024-07-03 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తులు 'ీఠీర్ట్ఱ.జఛ్ఛి ట్టంఛీఢఛిజీటఛిజ్ఝా.ఛిజజ.జౌఠి.ఱ‘ ద్వారా అప్ లోడ్ చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 040-24071178 నంబరును సంప్రదించాలన్నారు.

# ఆధీకృత డీలర్‌షాపులను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారిణి




ఆధీకృత డీలర్ షాపులో తనిఖీలు చేస్తున్న డిఏఓ గీతారెడ్డి

ఆమనగల్లు, మేజర్న్యూస్ (జూన్ 27): ఆమనగల్లు మండలంలో వ్యవసాయశాఖచే అనుమతి పొందిన ఆధీకృత విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్ల షాపులను గురువారం రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారిణి గీతారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పట్టణంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రము, మన గ్రోమోర్ సెంటర్, లక్ష్మీ వెంకటేశ్వర అగ్రి షాప్, శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ లతో పాటు విఠాయిపల్లి లోని శ్రీ రామాంజనేయ ట్రేడర్స్, ముర్తుజపల్లి గ్రామంలోని డీలర్‌షాపులలో వానాకాలం పంటలకు సంబంధించి అందుబాటులో ఉంచిన విత్తనాలు, ఎరువులను పరిశీలించారు. ఈసందర్భంగా రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయా అని ఆమె డీలర్లను అడిగి తెలుసుకున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని, ఈపాస్ ద్వారానే ఎరువుల అమ్మకం చేపట్టాలని డీలర్లను డిఏఓ గీతారెడ్డి ఆదేశించారు. రోజువారీగా ఈపాస్ ద్వారా అమ్మిన స్టాకు తీసివేసి రికార్డుల్లో పొందుపర్చాలని సూచించారు.అనంతరం వ్యవసాయపొలాల్లో విత్తనాలు నాటుతున్న కూలీల వద్దకు చేరుకొని క్షేత్రపరిశీలన చేశారు. జిల్లా వ్యవసాయాధికారిణి గీతారెడ్డి వెంట ఆమనగల్లు మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి, ఆయా గ్రామాల ఆధీకృత డీలర్లు చంద్రమౌళి, శరణప్ప, మధు, రాజేష్ , నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయపొలాల్లో క్షేత్రపరిశీలన చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి

# డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి ఆహ్వానిస్తున్న దృశ్యం

దోమ, మేజర్న్యూస్ (జూన్ 27)ః దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఈనెల 30న జరిగే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హైదరాబాద్‌లో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డిని అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కనకం మొగులన్నపి ఎ సి ఏస్ చైర్మన్,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భారత్ కుమార్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పి .రఘురాం, వెంకటయ్య, సాయిబాబు,నర్సింలు, లక్ష్మణ్,ఎల్లయ్య వెంకటయ్య, ప్రభు, ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో కార్మిక చట్టాలను అమలు చేయాలి



లేబర్‌కమీషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 27) : పరిశ్రమల్లో కార్మిక చట్టాలను అమలు చేసేలా చూడాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. లేబర్ కమీషనర్ కృష్ణ ఆదిత్యను కలిసిన ఎమ్మెల్యే కార్మికుల హక్కులతోపాటు కనీస మౌలిక సదుపాయాలు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.రఘుతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పారిశ్రామిక ప్రాంతంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమల యజమాన్యాలు చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. కార్మికుల హక్కులను కాలరాసేలా వ్యవహరిస్తున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని, ఆ దిశగా సంబంధిత అధికారులను కమీషనర్ ఆదేశించాలన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులు పంపిణీ



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 27): వివిధ డివిజన్లోని లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ్ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మీర్పెట్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశ మందిరంలో కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లోని 24 మంది లబ్దిదారులకు 24 లక్షల మంజూరు అయిన కల్యాణలక్ష్మి మరియు షాది ముభారక్ చెక్కులను గురువారం ప్రజాప్రతినిధులు కార్పొరేషన్ అధికారుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పెట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, 43వ డివిజన్ కార్పొరేటర్ గజ్జెల రాంచందర్ , నగరపాలక సంస్థ అధికారులు కమిషనర్ బి.చంద్రశేఖర్,డిప్యూటీ తహసీల్దార్ మణిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో జాబ్ మేళా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 27)ః మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆద్వర్యంలో, ఈ నెల 28న ఉదయం11 గంటల నుంచి 2 గంటల వరకు జిల్లా కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళా లో బిగ్ బాస్కెట్, ఎరేక ఫోర్బ్స్ , డి మార్ట్, ఎల్అండ్‌టి, వేర్ హౌజ్ అసోసియేట్ కంపెనీలు పాల్గొననున్నాయి. పది,ఇంటర్, డిగ్రీ అర్హత గల అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు. సర్వీస్ టెక్నీషియన్స్, సీనియర్ సర్వీస్ టెక్నీషియన్స్, సి.ఆర్.వో పోస్టులకు అర్హత, ఆసక్తి గల యువతి యువకులు లిలిలి.నితిఇ.ఐనీల.తిని ఇనీటబిజీజూ లో రిజిస్టర్ చేసుకొని జాబ్ మేళా కు హాజరు కావచ్చని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిని నిర్మల వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.15 వేల నుంచి 25 వేల వరకు వేతనం చెల్లించ నన్నట్టు కూడా ఆమె తెలిపారు.

# వరదలొస్తేగాని వాగులపై వంతెనల నిర్మాణం గుర్తుకు రాదా సారూ..!

- మాడ్గుల మండలం అందుగుల, సుద్దపల్లి, అన్నెబోయిన్‌పల్లి వాగులపై వంతెనలు లేక స్థానికుల ఇబ్బందులు
- ప్రతియేటా వరదనీటి మూలంగా రాకపోకలకు ఇబ్బందిపడుతున్న వాహనదారులు, రైతులు, పాదచారులు
- వాగులపై వంతెనలు నిర్మించాలని యేండ్ల కాలంగా కోరుతున్నా పట్టించుకోని పాలకులు
- ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రత్యేక చొరవచూపి వాగులపై వంతెనల నిర్మాణానికి కృషిచేయాలంటున్న మండల ప్రజలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 27): వర్షాకాలం ఆరంభమవుతున్న ప్రస్తుత నేపథ్యంలో మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల మధ్య వాగులపై వంతెనలు లేక వాహనదారులు, పాదచారులు , రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రతియేటా వర్షాకాలంలో వరదనీటి ప్రవాహం మూలంగా రాకపోకలు స్థంభించి మండల పరిధిలోని అందుగుల, సుద్దపల్లి, అన్నెబోయిన్‌పల్లి, నర్సంపల్లి గ్రామాల సమీపంలోని వాగులపై వంతెనలు లేకపోవడంతో ఆయా గ్రామాల నుండి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులతో పాటు సమీప పొలాల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ వాగులపై వంతెనలు నిర్మించాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొదలు ప్రస్తుత రంగారెడ్డి జిల్లా వరకు యేండ్ల కాలంగా తాము చేసిన విన్నపాలు బుట్టదాఖలైనట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా నల్లగొండ జిల్లా వింజమూరుగేట్ నుండి మాడ్గుల మండలంలోని సుద్ధపల్లి మీదుగా వివిధ గ్రామాలు, తాండాలకు రాకపోకలు సాగించే సుద్ధపల్లి వాగుపై వంతెన లేకపోవడంతో గతంలో పలువురు వాహనదారులు వాగులో ప్రయాణిస్తూ తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. అదే విధంగా ద్విచక్రవాహనాలు, ఆటో వంటి వాహనాలు సైతం వరదనీటిలో కొట్టుకుపోయాయి. జిల్లా ఉన్నతాధికారులు, ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులకు తమ వాగుల్లో వరదనీరు పొంగిపొర్లతేగాని వంతెనల నిర్మాణం గుర్తుకు వచ్చేలా లేదని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మండల పరిధిలోని అన్నెబోయిన్‌పల్లి నుండి కొత్తబ్రాహ్మణపల్లి మీదుగా ఇటు మాడ్గుల మండల కేంద్రం నుండి ఆమనగల్లు మండలానికి, అదే విధంగా బ్రాహ్మణపల్లి , ఇర్విన్ మీదుగా నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ, వెల్దండ మండలానికి రాకపోకలు సాగించేందుకు వీలుగా అన్నెబోయిన్‌పల్లి గ్రామసమీపంలోని వాగుపై వంతెన లేక ప్రతియేటా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రెండు వాగులపై వంతెనల నిర్మాణానికి గతంలో సంబంధితశాఖల అధికారులచే ప్రతిపాధనలు రూపొందించాలని అప్పటి ప్రజాప్రతినిధులు సూచించినప్పటికి యేండ్లు గడుస్తున్నా నేటికి ఎలాంటి పురోగతి లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా మాడ్గుల మండలం అందుగుల వాగుపై వంతెన లేకపోవడంతో ప్రతియేటా వర్షాకాలంలో ఈ గ్రామం నుండి నల్లగొండ జిల్లా ఇదంపల్లి, పడమరన నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ, సిరుసనగండ్లతో పాటు మాడ్గుల మండలంలోని గిరికొత్తపల్లి, ఇర్విన్ తదితర గ్రామాలకు రాకపోకలకు ప్రజలు, సమీప పొలాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వాగుపై వంతెన నిర్మాణానికి గతంలో అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు, అడిషనల్ కలెక్టర్ వంట ఉన్నతాధికారులే కాకుండ పలువురు ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులు సైతం పరిశీలించి వెళ్ళినప్పటికి వాగుపై వంతెన నిర్మాణం ఒక కొలిక్కి రాలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అదే విధంగా నర్సంపల్లి వాగుపై వంతెనలేక ఈ గ్రామం మీదుగా గిరికొత్తపల్లి, ఇర్విన్ గ్రామాలతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లాలోని వివిధ గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేగాకుండ ఆర్కపల్లి, అందుగుల, కూభ్యతాండ, మన్యతాండ, చీన్యతాండ, జర్పులతాండ, మక్తతాండ,బావోజీతాండ, దుబ్బతాండ, పల్గుతాండ, చెట్లగుట్టతాండ, జాల్వంపుతాండ, చౌటకుంటతాండ తదితర గ్రామాలు, తాండల ప్రజలు బ్యాంకు సేవల నిమిత్తం ఇర్విన్‌కు చేరుకోవడానికి వర్షాకాలంలో చుట్టూరా మరో 20కిలోమీటర్ల దూరభారంతో రాకపోకలు సాగిస్తున్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపి తమ గ్రామాల సమీపంలోని వాగులపై వంతెన నిర్మాణానికి కృషిచేయాలని ఆయా గ్రామాలు, తాండాల ప్రజలు కోరుతున్నారు.

వంతెనల నిర్మాణానికి ఉన్నతాధికారులకు ప్రతిపాధనలు నివేదించాం

ఫోటో: 27-01: సూర్యవంశీ -పి.ఆర్. ఏఇఇ, మాడ్గుల

మాడ్గుల మండలంలోని సుద్ధపల్లి వాగు, అందుగుల వాగు, నర్సంపల్లి వాగుపై వంతెనల నిర్మాణానికి ప్రతిపాధనలు పంపాం. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇటీవల నిర్వహించిన సమీక్షాసమావేశంలో సుద్ధపల్లి వాగుతో పాటు ఇతర వాగులపై వంతెనల నిర్మాణ వివరాలు తీసుకున్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే వంతెనల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి







# ప్రజా సమస్యలు పరిష్కరించని అధికారులు తప్పుకోవాలి

- జలమండలి డిజిఎం, మేనేజర్లపై జిఎంకు ఫిర్యాదు - కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్





హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : డివిజన్లో ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ నాయకులతో కలిసి హిమాయత్ నగర్ జలమండలి కార్యాలయంలో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్, సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ లతో కలిసి నిరసన తెలిపారు. ఈ మేరకు గురువారం జలమండలి జిఎం రామకృష్ణకు డీజీఎం సన్యాసిరావు మేనేజర్ మహేందర్ రెడ్డి లపై ఫిర్యాదు చేశారు. డివిజన్లో వాటర్ వర్క్స్ పనులు ఎక్కడ సక్రమంగా జరగడం లేదంటూ ఆక్రోశాన్ని వెలిబుచ్చారు. కాంట్రాక్టర్లు ప్యాచ్ వర్క్ లు చేయక పైపులైన్లు, మ్యాన్ హోల్స్, డ్రైనేజ్ లైన్లు పొంగిపొర్లుతున్నాయని అన్నారు. వర్షాలకు తోడు అధికారుల పనితీరు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని భగ్గు మన్నారు. డీజీఎం, మేనేజర్లు ప్రజాప్రతినిధుల ఫిర్యాదులకు సరిగా స్పందించడం లేదని అన్నారు. పనిచేయని అధికారులు తమ డివిజనకు అవసరం లేదని తెలిపారు. ప్రజల కోసం అధికారులు ప్రజాప్రతినిధుల ఫిర్యాదులకు స్పందించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. లేనిపక్షంలో అధికారులు మరో ప్రాంతానికి వెళ్లవచ్చునని కార్పొరేటర్ నొక్కి చెప్పారు. అధికారులతో సమస్యలు పునరావృతం అవుతే తాము తీవ్రస్థాయిలో స్పందించాల్సి వస్తుందని జి రామన్ గౌడ్ హెచ్చరించారు. అనంతరం దత్తాత్రేయ నగర్ లోని నాలా గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. బస్తీలో రిటైనింగ్ వాల్ అసంపూర్తిగా ఉండడంతో మురుగునీరు బస్తీల్లోకి రావడాన్ని జిహెచ్ఎంసి అధికారులకు చూపించారు. త్వరలో రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేసి బస్తీ వాసుల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు కుంటు పడిన గుడి నిర్మాణ పనులను , కలుషిత మంచినీటి సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలంటూ కార్పోరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈ ఈ పేర్రాజు, డీఈ ప్రవీణ్, వర్క్ ఇన్స్పెక్టర్ రాము, డి ఈ జగదీష్ ,ఏఈ శ్యాంసుందర్, నాయకులు మహేష్, సర్పరాజ్, వసి, ఫరూక్, కమల రాజేష్ సింగ్, వి శ్రీహరి, తుల్జారాం, జగదీష్ ,హితేష్ ,ఖలీల్ ,జైష్వాల్, జాకీ, పూర్ణచందర్, తాజా?, పురుషోత్తం ,అభిషేక్ ,నదీ మ్, జోసఫ్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**-జూన్ 26 నుండి జూలై12 వరకు , రుసుము 100 రూ. - ప్రిన్సిపల్ కూకుంట్ల యాదయ్య**

యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 27): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 5 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి అని ప్రిన్సిపల్ యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ కు జూన్ 26 నుండి జూలై 12 వరకు అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. అడ్మిషన్ పొంది జైన్ కాని వారు, అడ్మిషన్ టెస్ట్ రాసిన వారు, ఆర్ఫన్స్ వికలాంగులు అడ్మిషన్ టెస్ట్ రానివారు.. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసి సీటు పొందినట్లు పొందినట్లు తల్లిదండ్రులు భావించకూడదు. ఖాళీలను బట్టి ప్రధాన కార్యాలయం నుండి అడ్మిషన్లకు సంబంధించిన వర్తమానం అందుతుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో ప్రవేశం పొంది ట్రాన్స్ఫర్స్ కోసం ప్రయత్నించే వారి నుండి కూడా 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు 26.06. 2024 నుండి 31. 07.2024 వరకు ఆన్లైన్లో 100 రూపాయలు చెల్లించాలన్నారు. తల్లిదండ్రులు పాఠశాలకు గాని ఆర్సిఓ ఆఫీసుకు గాని ప్రధాన కార్యాలయానికిగాని వెళ్ళవలసిన అవసరం లేదని, ఆగస్టు 2024 వరకు వీలును బట్టి ఖాళీలను బట్టి సంస్థ అధికారులు ట్రాన్స్ఫర్స్ కు సంబంధించి వర్తమానం అందుతుందని తెలియజేశారు.

## వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:చంపాపేట్ డివిజన్ లోని బైరమల్ గూడ సాయి నాగర్ కాలనీ జిహెచ్ఎంసి నిధులు రూ.60 లక్షలతో జరుగుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను గురువారం కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

వరద నీటి నివారణ కొరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు భాగంగా బైరమల్ గూడ సాయి నాగర్ కాలనీ నందు వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు ఇండ్లలోకి ప్రవేశించడం జరుగుతుంది అని వరద నీటి కాలువ నిర్మాణం పనుల మొదలుపెట్టారు. బైరమల్ గూడ సాయి నాగర్ కాలనీ వాసులతో కలిసి పర్యటించి నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకుని, నాణ్యత లోపం లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణ పనుల్లో నేపథ్యంలో కాలనీ వాసులకు కొన్ని ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది.